



## 4. ఆరెక్షత్రియ కులవృత్తి మాండలికాలు - విశ్లేషణ

"భాష్యతి ఇతి భాషా" భాషింపబడునది భాష "భాష వ్యక్తయాం వాచి" అనగా భావాలను వ్యక్తీరించునదిభాష అని అర్థం. మానవుడు తన మనోగత భావాలను వ్యక్తీరించడానికి అనువుగా తయారుచేసుకున్న కంఠధ్వనుల సముదాయాన్నే "భాషా" అనవచ్చు. ప్రతి భాషకు ఒక విశిష్టమైన లక్షణం వుంటుంది. నిర్దిష్టమైన ధ్వనులకు స్థిరమైన భావవ్యక్తీకరణ తోడైనప్పుడే భాషలు ఏర్పడతాయి. సమాజ జీవితంలో అవసరాలు ఎలా మారుతుంటాయో భాషా కూడా ఆ విధంగానే మారుతూ ఉంటుంది.

**ఉద్దేశం :** కులపురాణాలు కులం పుట్టు పూర్వోత్తరాలనే కాకుండా కుల ప్రాధాన్యాన్ని, వృత్తి ప్రాముఖ్యాన్ని, కులస్థుల సామాజిక అంతస్తును వివరిస్తాయి. ఇవి సమసమాజ స్థాపనకు తమవంతు ప్రయత్నం చేస్తున్నాయని చెప్పవచ్చు.

**అర్యక్షత్రీయులు :** "ఆర్య" శబ్దమే "అరె"గా మారిందని నైఘంటికుల అభిప్రాయం. వీరు మాట్లాడేది ఆరెభాష. వారినే ఆర్యక్షత్రీయులు, ఆరెమరాఠీలని కూడా పిలుస్తారు. ఈ భాషకు లిపి లేదు. కేవలం కుటుంబ వ్యవహారాలను తెలుపుకునే మౌఖిక భాషగానే ఉంది. ఆరె పదాన్నే కాక ఆరెభాషను తన కావ్యాల్లో ప్రయోగించిన మొట్టమొదటి తెలంగాణ కవి పాల్కురికి సోమనాథుడు. తన వృషాధిపశతకంలో ఆరెభాషలో ఒక పద్యాన్ని రాయడమే కాకుండా పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణాలోనూ కొన్ని ద్విపదలు రచించిచాడు.

దేవవరా తుమ్హీచ గురుదేవమ్మణాను తరీతుమ్హీచ గో
సావతురా తుమ్హీచ తుమసాచ ప్రసాద అమీ కృపాకరా
యీావగదా యటంచు మతియించెద నిన్నును ఆరెభాష దే
వా వినుతార్యలీల బసవా ! బసవా ! బసవా ! వృషాధిపా.

(వృషాధిపశతకం 58 వ పద్యం )

దీనిని బట్టి పాల్కురికి సోమన కన్నా ముందే అంటే కాకతీయుల కాలం నుండే తెలంగాణ ప్రాంతానికి మహారాష్ట్రుల వలసలు ప్రారంభమైనట్లు తెలుస్తుంది.



స్తున్న సంగతి తమకు తామే చెప్పుకుంటే తప్ప తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా ఎందరో మహారాష్ట్రులు తెలంగాణలో స్థిరపడి తెలుగు వాళ్లై, తెలుగు భాషా సాహిత్యాలను, చరిత్ర సంస్కృతి వారసత్వాలను పుణికిపుచ్చుకొని తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

**అధార గ్రంథాలు :**

1. ఆరె జానపద గేయాలు – ఆచార్య పేర్వారం జగన్నాథం
2. ఆరె భాషా నిఘంటువు, ఆచార్య పేర్వారం జగన్నాథం

**విషయదాతలు :**

1. యమునాబాయి – గ్రామము, బ్రహ్మణపల్లి, మండలం, తాడ్వాయి, జిల్లా, నిజామాబాద్.
2. గోవిందోల్ల లక్ష్మీబాయి, గ్రామము, ఆరెపల్లి , మండలం, యూసుఫ్ పేట , జిల్లా, మెదక్.
3. అట్కరి శోభబాయి, గ్రామము, ఆరెపల్లి, మండలం, యూసుఫ్ పేట, జిల్లా, మెదక్.
4. అట్కరి స్వరూపబాయి, గ్రామము, ఆరెపల్లి, మండలం, యూసుఫ్ పేట, జిల్లా, మెదక్.
5. వర్కల్ శాంతాభాయి, గామము, దంతేపల్లి, మండలం, రామాయంపేట, జిల్లా, మెదక్.
6. హేండిగ నర్సమ్మ, గ్రామము, హన్మంతాపూర్, మండలం, నర్మెట, జిల్లా, జనగామ (వరంగల్)
7. దొడ్లె సులోచణ భాయి, గ్రామము, ఆరెపల్లి, మండలం, పాపన్నపేట, జిల్లా, మెదక్.

నిట్టూరి అరుంధతి
ఉస్మానియా విశ్వవిద్యాలయం
చరవాణి: 9704964860

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Referred Journal: VOLUME:10, ISSUE:10(3), October: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 4th October
Publication Date:30th October 2021
DOI: http://ijmer.in.doi./2021/10.10.80(1)

# యక్షగానము - గృహస్థాశ్రమధర్మము

ఎస్. అరుంధతి,
పరిశోధక విద్యార్థిని,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

మన పూర్వీకులు అందించిన అపూర్వసంపద కళలు. ఇవి భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. తెలుగు సాహిత్య ప్రక్రియలన్నింటిలోకి ఎటువంటి అరువు లక్షణాలు లేని స్వతంత్ర ప్రక్రియ యక్షగానం. సంగీత, సాహిత్య, నృత్య అభినయాలతో కూడిన సమాహారకళారూపం. ప్రజల ధార్మిక జీవనానికి ఉపకరిస్తూ వారి ఆటవిడుపుకి, కాలక్షేపానికి ప్రధానమైన మాధ్యమం ఈ కళ.

భారతీయ సమాజం ఆదర్శం, విలువలతో కూడుకున్నది. సమాజ నిర్మాణాన్ని అధ్యయనం చేయాలంటే ముందు ఆ సమాజం మూలాలను అర్థం చేసుకోవాలి. ఆశ్రమధర్మాలు సమాజంలో వ్యక్తి నడవడికను, ప్రవర్తనను, తెలియజేస్తాయి. చతురాశ్రమ ధర్మాలలో మనిషి ధర్మాన్ని నిర్వర్తించడానికి అతిముఖ్యమైన ఆశ్రమము గృహస్థాశ్రమము.

గ్రహస్థాశ్రమము: మనిషి ధర్మాన్ని ఆచరించడానికి అతిముఖ్యమైనది.

వానప్రస్థో బ్రహ్మచారీ యతిశ్చైవ తథద్విజాః
గృహస్థస్య ప్రసాదేన జీవన్త్యేతే యథావిధిః
గృహస్థ ఏవ యజతి గృహస్థస్తప్యతే తపః
దదాతిచ గృహస్థశ్చ తస్మాచ్ఛ్రేయో గృహాశ్రమః (పరాశరమునివచనం)

వానప్రస్థులు, బ్రహ్మచారులు, సన్యాసులు, ద్విజులు మొదలైన వారు గృహస్థుని ఆధారముచేతనే తమతమ ఆశ్రమ ధర్మములను నెరవేర్చుకొనుచూ జీవిస్తున్నారు. అందుచేత గృహస్థాశ్రమము సర్వశ్రేష్ఠమైనది.

యథా నదీనదాస్సర్వేసాగరే యాంతి సంస్థితమ్
తథైవాశ్రమిణస్సర్వే గృహస్థేయాంతి సంస్థితిమ్ (మనుస్మృతి)

అన్ని నదీనదాలు సముద్రమును చేరినట్లు మిగతా ఆశ్రమ వాసులందరూ గృహస్థునిపై ఆధారపడి వానిని చేరుతున్నారు.

**ఉత్తమ గృహస్థుడు:**

దయాశ్రద్ధాక్షమా లజ్జాత్యాగశ్చ కృతజ్ఞతా
గుణాః యస్యభవన్త్యేతే గృహస్థోముఖ్య ఏవసః (వ్యాసమహర్షివచనం)

దయ, శ్రద్ధ, ఓర్పు, లజ్జ, సదసద్వివేకము, త్యాగము, కృతజ్ఞత మొదలైన గుణములు కలిగిన గృహస్థుడు ఉత్తముడని పేర్కొన్నారు. బ్రహ్మచర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం అను ఈ నాలుగాశ్రమాల వారిని సేవించటం గృహస్థుని ముఖ్య ధర్మము. ఎందుకంటే గృహస్థే అందరికి తల్లి, తండ్రి పాలకుడు, సంరక్షకుడు అంటే గృహస్థు నుండే బ్రహ్మచారి, గృహస్థు, వానప్రస్థుడు, సన్యాసి పుట్టారు. అతని చేతనే పాలింపబడుతూ, రక్షింపబడుతూ ఉంటున్నారు. అందుచేత చతురాశ్రమాల పాలన పోషణబాధ్యత గృహస్థుప్రధానధర్మం. అతిథిసత్కారం, విశేషించి భగవత్సేవ చేయటం గృహస్థునిముఖ్యధర్మం నాయీ పరిశోధన వ్యాస ముఖ్యోద్దేశము యక్షగానము - గృహస్థాశ్రమధర్మములో గృహస్థుడు పాటించే ధర్మాన్ని తెలియజేయుటము.

కుమారస్వామి వివాహము అనే యక్షగానంలో దేవతా పాత్రలను తీసుకొని సామాన్యకుటుంబ ఇతివృత్తాన్ని వివరించడం జరిగింది. ఇందులోని విష్ణుమూర్తి దశావతారాల్లో దుష్టసంహారం చేసినవాడుగా కాక కూతుళ్ళ వివాహానికి వెళ్ళే సందర్భంలో సగటు తండ్రిగా అక్కడ ప్రాధాన్యాలు సంతరిస్తాయని భయపెట్టి చివరికి అంగీకరించడం కనిపిస్తుంది. కూతుళ్ళు సైతం తండ్రిని సూటిగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:10(3), October: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 4th October
Publication Date:30th October 2021
DOI: http://ijmer.in.doi./2021/10.10.00(1)

అడగక తల్లిపాలు బిడ్డలుగా తల్లిద్వారా విషయాన్ని తెలియజేయడం.

లక్ష్మీదేవి పాత్ర అలిగా కనిపించినప్పటికీ విష్ణుమూర్తి కుమారస్వామి సంబంధం ఒప్పుకున్నప్పుడు కూతుళ్ళ క్షేమంకోరి తన అనుమ్మతిని తెలియజేస్తుంది. అతిపేదవారింట ఇంట కూతుళ్ళు ఏం సుఖిస్తారని ప్రశ్నించి విష్ణుమూర్తి కనువిప్పు కలిగిస్తుంది. సగటు గృహిణి కూతుళ్ళ వివాహం. గురించి ఎలా ఆలోచిస్తుందో లక్ష్మీదేవి కూడా అలానే ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.

విష్ణుమూర్తి మేనరికాన్ని ఒదులుకోలేక పేదఇంటికి పిల్లనివ్వలేక సతమతమై పార్వతిని సలహా అడుగుతారు. లక్ష్మీపార్వతుల సంవాదంలో కడుపున పుట్టినప్పుడే మాట ఇచ్చావని పార్వతి గుర్తుచేయటం. అన్నీ అప్పటి విషయాలని లక్ష్మీదేవి తీసిపారేయటం నేటి సాంఘిక వ్యవస్థను ప్రతిబింబిస్తుంది. మా సంస్కారం, మర్యాద పెద్దరికం ముందు మీ సంపద ఏపాటిదని శంకరుని ఆక్షేపణ కన్పిస్తుంది. చివరకు విష్ణుమూర్తి, లక్ష్మీదేవి తమ కూతుళ్ళయిన అమృతవల్లి, దేవవల్లిలను కుమారస్వామికి ఇచ్చి వివాహం జరిపిస్తారు. ఈ యక్షగానంలో తల్లిదండ్రులకు సంతానం పై గల ప్రేమ, ఆప్యాయతలు మనకు కనబడుతాయి. కుటుంబ సంతోషమే కదా గృహస్థాశ్రమధర్మము. ఇక్కడ మేనరికపు సంబంధబాంధవ్యాలు కూడా అర్థం పడతాయి.

'యక్ష ప్రశ్నలు' అనే యక్షగానంలో పాండవులు వనవాసంలో ఉన్నప్పుడు ధర్మరాజును పరీక్షించటానికి యమధర్మరాజు. యక్షుని రూపంలో అడిగిన ప్రశ్నలే యక్షప్రశ్నలు. యక్షుడు అడిగిన ప్రశ్నలు తత్వ, ఆత్మజ్ఞానానికి చెందినవి. ధర్మరాజు చెప్పిన కొన్ని సమాధానాల సారాంశం చూద్దాం. ఆత్మవిద్యలో మనిషికి సహాయ పడగలవి. మనసు, ప్రాణం, ఇంద్రియ నిగ్రహం. వీటి సముపార్జనకు జ్ఞానసంపన్నులైన గురువులను ఆశ్రయించాలి. భూమికంటే గొప్పది తల్లి. ఆకాశం కంటే ఎత్తయిన వ్యక్తి తండ్రి. వీరికి సేవ చేస్తూ జీవితాన్ని సార్థకం చేసుకోవాలి.

మనిషికి దానమే ఎంతో కీర్తినిస్తుంది. సత్యమే స్వర్గం. భూతదయ కలిగివుండటం ఉత్తమధర్మం. మోక్షసాధనమైన ప్రాణం నశించని ఫలం అది శాశ్వతమైనది. ఆ ప్రాణంలో నిశ్చలతకు మనో నిగ్రహమే కారణం. ఈ మనోనిగ్రహమే సంసారం వల్ల ఏర్పడే కోర్కెల్ని తట్టుకొని అధిగమించే మానసిక స్థైర్యాన్నిస్తుంది. రాజా! నీ సమాధానాలతో ఎంతో తృప్తి పొందాను. నీ తమ్ముళ్ళలో ఒకరిని కోరుకో అన్నారు. ధర్మరాజు నకులున్ని బతికించమని కోరగా ధనుర్విద్యా పారంగతుడు 'అర్జునున్నిగానీ, అమేయ బలసంపన్నుడైన భీమునిగాని ఎందుకు ఎంచుకోలేదని యక్షుడు ప్రశ్నించగా ధర్మరాజు తనతల్లి కుంతికి తానున్నానన్నట్టుగా సవతల్లి కుమారున్ని బతికించమని అడిగానన్నాడు. యుధిష్టురు ధర్మానిష్టకు పరమానందాన్ని పొందిన యక్షరూపంలో ఉన్న యముడు అందరికి ప్రాణదానం చేశాడు. నిజానికి, ధర్మరాజు ధర్మాచరణ నిష్టను లోకవిదితం చేయడమే యముడి సంకల్పం. శాస్త్రాలలో చెప్పబడిన ఐదుఋణాలు. పితృఋణం, దేవఋణం, ఋషిఋణం, భూతఋణం, మనుష్యఋణం గురించి ఈ యక్షగానంలో చెప్పబడ్డాయి.

'రామాయణం' అనే యక్షగానంలో రాముడు వనవాసానికి వెడుతూ తల్లి కౌసల్య పాదాల మీద పడి తండ్రి ఆజ్ఞమేరకు వనవాసానికి  వెళ్తున్నానని చెప్పాడు. తండ్రి ఆజ్ఞే గొప్పదనుకుంటే మరితల్లి అంతకంటే గొప్పదని తెలుసుకొని నీవు అరణ్యానికి వెళ్ళ అంటుంది. కానీ! నీ సవతల్లి, తండ్రి నీవు అరణ్యానికి వెళ్ళమని ఆజ్ఞాపిస్తే ఆ వనమే నీకు వంద అయోధ్యలసాటి అంటోంది. ఇక్కడ మనం ఒక్క విషయం అర్థం చేసుకోవాలి. కౌసల్యరాముడికి కన్నతల్లి కంటె కూడా సవతితల్లిని ఎక్కువగా ఆదరించాలనే శిక్షణను ఇచ్చింది. దానివల్ల కుటుంబంలో పరస్పర ప్రేమ నెలకొని వుంటుంది.

భారత, రామాయణ, భాగవత, పౌరాణిక క్షేత్రాల సంబంధమైన ఇతివృత్తాలతో యక్షగానాలు ప్రజలను, ప్రభువులను, దేవతలను ఆదరించి సన్మార్గమున నడిపించినవి. సమాజంలోని ఆదర్శ - జీవితములను స్ఫూర్తిగా తీసుకొని మహనీయుల మహిమల గొప్పదనాన్ని పాత్రల ద్వారా ప్రజలను చైతన్యపరిచాయి. కావున ధర్మాన్ని కాపాడినవి యక్షగానములేనని చెప్పవచ్చు. దుర్మార్గులను సన్మార్గులుగా మార్చినవి యక్షగానాలు. ఆకలిలేని వాడికి పంచభక్ష్య పరమాన్న భోజనం ఎంత నిరుపయోగమో మమత, అనురాగం, ప్రేమ, ఆప్యాయత లోపించిన కుటుంబాలలో ఎన్ని మేడలున్నా, ఎంత ఐశ్వర్యం ఉన్నా అంతే. కుటుంబంలోని వారు కలిసిమెలిసి అన్యోన్యత ధర్మాలను, బాధ్యతలను నిర్వర్తించేది గృహస్థాశ్రమము. చతురాశ్రమధర్మాలను సక్రమమైన మార్గములో నిర్వర్తిస్తూ చైతన్యవంతులుగా తీర్చిదిద్దడమే యక్షగాన ప్రధానోద్దేశం.

European Journal of Molecular & Clinical Medicine
ISSN 2515-8260 Volume 07, Issue 08, 2020

# Personal Turmoil And Psychological Disarray In Anita Desai's "Fire On The Mountain"

Dr.GomatamMohana Charyulu[1], Dr.PMattaiah Yadav[2], K Asha Latha[3], Dr. M Latha[4], k saikumar[4], [5]Mr venkataPhanidhar

*[1]Professor of English, Division of English, Dept of S&H, VFSTR Deemed to be University, Vadlamudi AP India*
*[2]Lecturer in English, Govt. Degree College, Medak. AP*
*[3]Asst. Professor, Dept of English, St. Peter's Engineering college, Maisammaguda, Hyderabad*
*[4]Associate Professor, Dept of English, K L Deemed to be University, Vaddeswaram AP India.*
*[4]Dept of ECE, KLEF, Guntur, India,*
*[5]SoT, Gandhi Institute of Technology and Management, Doddaballapur, Bangalore, India*

***ABSTRACT:***
***Personal Turmoil and Psychological disarrays are two different issues. The exact reasons of personality disorder are hardly unknown but it occurs with the effect of society and social experiences. Due to advancements in all the areas there has been increase in the treatments of personality disorders which is possible with medications and psychotherapies. Economic empowerment and prosperity of society is possible when women are physically and mentally sound. Anita Desai's novels stand for a kind study on psychological realism and concerned with psychic life. The concept of stream of consciousness is shown in her novels as her characters thoughts, feelings and reactions are depicted in a continuous flow.The present paper focuseson "Fire on the mountain" andtells about the personality chaos of women.This paper also studies a little girl Rakaand two old women Nanda Kaul and IlaDas and expresses insecurity and lack of self-identity in them.***

***Keywords:Medication, personality disarray,psychosomatic realism and self-identity.***

## 1. INTRODUCTION:

Anita Desai announced a new period of psychological realism with her novels and concerned with their psychic life. The concept of stream of consciousness is shown in her novels as her characters thoughts,feelings and reactions are depicted in a continuous flow. Her novels projected the sensibility hidden in the characters which brings a threat to the present situations. When her works are compared to other contemporary novelists, it indicates new dimensions in portraying and elevating the female characters and their prospective achievements in Indian woman writing in English. In her novel, "Fire on the Mountain" projects the personality chaos of female protagonist and also two other female characters. The theme of the novel is direct fingering at the psychological state of Nanda Kaul, Raka and Ila Das. All these female characters lead their life as per the social norms of the day and gets dissatisfaction at fulfilling their desires and ambitions.



GOVT. DEGREE COLLEGE * MEDAK - T.S. *
PRINCIPAL
Govt. Degree College
MEDAK - 502 110